నవరాత్రి ఉత్సవాలు.. అమ్మవారికి పూజలు



రామాలయం దేవాలయ పూజలో గొట్టిముక్కల పాండురంగారావు



జనప్రియనగర్‌లో ఏర్పాటు చేసిన వనదేవతకు పూజలు చేసిన పోలంకి రామారావు, మహిళా భక్తులు

కూకట్‌పల్లి: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. సోమవారం పలు ఆలయాల్లో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రామాలయం దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి పూజల్లో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగారావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మండప నిర్వాహకులు పాండురంగారావును ఘనంగా సన్మానించారు. అదే విధంగా కూకట్‌పల్లిలోని ప్రకాష్ నగర్‌లో కనక దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో చేగురి మహేందర్, సాయిప్రకాష్, నరేందర్, శివ, నరస్ రాజు, శ్యామ్, మున్నా తదితరులు పాల్గొన్నారు. జనప్రియ నగర్‌లో ఏర్పాటు చేసిన వనదేవతను సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలంకి రామారావు, మహిళలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



గాయత్రి దేవి అలంకరణలో



హస్మత్‌పేటని అమ్మవారి మండపంలో పూజలు



విశాలాక్షి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

మా తల్లి బతుకమ్మ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో సోమవారం బతుకమ్మకు మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మహిళలు వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. కూకట్‌పల్లిలోని హనుమాన్‌చౌక్, వెంకట్‌రావు నగర్ కాలనీ, దేవిస్థాన్ హోమ్స్ తదితర ప్రాంతాలు బతుకమ్మ ఆటపాటలతో సందడిగా మారింది. అనంతరం ఐడీఎల్ చెరువుకు బతుకమ్మలను నిమజ్జనానికి తరలించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం







ప్రగతినగర్ కమ్యూనిటీహాల్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు















శ్రీసాయి విద్యానికేతన్ స్కూలులో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

అనాథలుగా మారిన పిల్లలు

- అగ్నిప్రమాద మృతుల కుటుంబానికి పరామర్శ
- దంపతుల మృతి ఎంతో కలచివేసింది: ఎమ్మెల్యే
- పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటానని వెల్లడి





పార్థివదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట: మూసాపేట యాదవ బస్తీకి చెందిన శ్రీరాములు యాదవ్ గూడ్స్ షెడ్ రోడ్డులో కిరాణా షాపు నిర్వహించుకుంటున్నాడు. ఆదివారం కిరాణా షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో శ్రీరాములు యాదవ్, భార్య స్వప్న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శ్రీరాములు తల్లి ఆండాళ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం శ్రీరాములు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తల్లిదండ్రులు చనిపోవటంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. వారి చదువు బాధ్యతలు తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. వికలాంగుడైన శ్రీరాములు ఆయన భార్య స్వప్న ఈ విధంగా చనిపోవటం ఎంతో బాధగా ఉందన్నారు. గతంలో తాను అందించిన మూడు చక్రాల వాహనం ద్వారా వ్యాపారాన్ని నడుపుకుంటు శ్రీరాములు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని.. అనుకోని సంఘటనతో పిల్లలు అనాథలుగా మారటం తన మనసును కలచివేసిందని ఎమ్మెల్యే కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.

వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శ...

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం శ్రీరాములుయాదవ్, స్వప్న పార్థివదేహాలకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనాథలుగా మారిన పిల్లలకు అండగా ఉంటామన్నారు. అదే విధంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

వికలాంగుడైనా ప్రజాసేవలోనే శ్రీరాములు

ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపిన వికాలంగుల సమైఖ్య సభ్యులు



మృతులు శ్రీరాములు, స్వప్న (ఫైల్)



పుట్టుకతోనే వికలాంగుడైన మనోధైర్యంతో దుకాణం నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తూనే ప్రజా సేవలో తనవంతు కృషి చేసేవాడు. మూసాపేట సర్కిల్ టౌన్ వికలాంగుల సమైఖ్యకు శ్రీరాములు యాదవ్ అధ్యక్షుడిగా ఉంటూ వికలాంగులకు ఎన్నో సేవలు అందించాడు. దివ్యాంగులతో పాటు వృద్ధులకు కూడా ఆయన ఫించన్లు ఇప్పించటంలో సహకరించారు. దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేవాడు. ఆయన అగ్ని ప్రమాదం భారిన పడి మృతి చెందటంతో స్థానికంగా అందరిని కలిచివేసిందని వికలాంగులు అన్నారు. వికాలంగుల సమైఖ్య ఆధ్వర్యంలో మూసాపేట మున్సిపల్ కార్యాలయం నుంచి చౌరస్తా మీదుగా ఆయన ఇంటి వరకు వికలాంగులు ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. చిన్నారులను ఆదుకోవాలని పలువురు కోరారు. దంపతులు శ్రీరాములు యాదవ్, స్వప్న మృత దేహాలను మూసాపేటలోని హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

నియామకం

కూకట్‌పల్లి: ఫతేనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన నవీద్‌ఖాన్‌కి సోమవారం గొట్టిముక్కల వెంగళరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డాక్టర్ సెల్ చైర్మన్ డా. విశ్వతేజేశ్వరరావు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సునీల్‌యాదవ్, కూకట్‌పల్లి ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు గణేష్, బాలానగర్ ఏ–బ్లాక్ ప్రధాన కార్యదర్శి బండారి ప్రవీణ్‌గౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించిన రాజేశ్వరరావకు ధన్యవాదాలు



ఆలయంలో నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

మోతీనగర్: వి.రామారావునగర్‌లో విఘ్నేశ్వరశివ పార్వతి ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత ఆలయ ప్రాంగణంలో నిర్మించిన గదుల ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయం కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరవు పాల్గొని గదులను ప్రారంభించారు. గదుల నిర్మాణానికి 5లక్షల 50 వేల రూపాయలను అందించి దేవాలయ అభివృద్ధికి సహకరించినందుకు రాజేశ్వరరావుకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గుడిలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు రాజేశ్వరరావును శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, పి.శివయ్య, బి. సాంబ, ఎన్.సత్యం, ఎన్. నర్సింహ, సుభాష్‌రెడ్డి, నారాయణ, సత్యనారాయణ, బాలయ్య, భిక్షపతి, వెంకట్‌రమణ, కిష్టయ్య, మహేష్, రామ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా బీ–ఫారమ్ అందుకున్న ఎమ్మెల్యే



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బీ–ఫారమ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ... కూకట్‌పల్లి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనను మూడోసారి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో వేలాది కోట్ల రూపాయలను తీసుకొచ్చి నియోజవకర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. తనకు బీ–ఫామ్ అందజేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్‌ఎస్‌లో చేరికలు

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ కాంగ్రెస్ నాయకుడు నితీష్‌రెడ్డితో సుమారు 50 మంది సోమవారం బీఆర్‌ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.

భారీ మెజార్టీతో ఎమ్మెల్యే కృష్ణారావును గెలిపించాలి

కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బూత్‌కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

బాలానగర్: బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం గౌతంనగర్ పరిధిలోని శోభనకాలనీ, అక్షయ ఎన్‌క్లేవ్, మాధవినగర్, గౌతంనగర్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. బూత్‌స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

◆ ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఇంత అభివృద్ధి చెందిన కూకట్‌పల్లి నియోజకవర్గంలో బూత్ కమిటీ సభ్యులందరూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని బలపర్చి, భారీ మెజార్టీతో హ్యాట్రిక్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కృష్ణారావును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, కుతాడి రాములు, నాసీర్, శశి, సత్యం, బస్వరాజ్, ఎల్లయ్య గౌడ్, బాలయ్య గౌడ్, భాగయ్య, శేఖర్, సుగుణమ్మ, లక్ష్మమ్మ, బాలామణి, రహీమ, మహాలక్ష్మి, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయం సాధించేలా కష్టపడాలి

బూత్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: నిత్యం ప్రజల కోసం పాటు పడే మాధవరం కృష్ణారావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోరారు. సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని ఆయన నివాసంలో డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జ్ సుధాకర్‌రెడ్డితో కలసి ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశంలో పార్టీ నాయకులకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్‌లో 56 బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించాలంటే మనం కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బీ–ఫారమ్ రావడంతో ఎమ్మెల్యే గాంధీ పూజలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, శ్యామల దంపతులు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బీ–ఫారమ్ అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం వివేకానందనగర్ డివిజన్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, రామాలయంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆయన సతీమణి శ్యామలదేవితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు రోజాదేవి రంగారావు, నార్నె శ్రీనివాసరావు, వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంచిపనులెన్నో చేశాం.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎన్నికల ప్రచారం ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ, కార్పొరేటర్‌లు

ఆల్విన్‌కాలనీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులతో కలిసి ఆస్‌బెస్టాస్ కాలనీలోని రామాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గంలో రూ.9వేల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష...

రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని తెలిపారు. రాబోయే ఎన్నికలోల బీఆర్‌ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామని తెలిపారు. అత్యధిక మెజారీతో విజయం సాధించటం ఖాయమన్నారు. ఈ విజయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విధంగా బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉందన్నారు.

ఆటోలో తరలిస్తున్న రూ.26.25లక్షల పట్టివేత

భాగ్యనగర్‌కాలనీ: సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదును ఇద్దరు వ్యక్తులను బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకొని కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఏడో ఫేజ్ నుంచి ఇద్దరు వ్యక్తులు ఆటోలో నగదును తరలిస్తున్నారు. కూకట్‌పల్లి వైపు వెళ్తుండగా రమ్యాగ్రౌండ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. గోకుల్‌ప్లాట్స్ వెంకట రమణ కాలనీకి చెందిన రామకృష్ణ, మంగతరపు సతీష్ ఆటోలో వెళ్తుండగా బ్యాగులో రూ.26.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన ఎటువంటి పత్రాలను చూపించకపోవటంతో కేపీహెచ్‌బీ పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.